NEBRASKA
Good Life. Great Mission.

# షేర్డ్ లివింగ్ సమాచారం

## షేర్డ్ లివింగ్ అంటే ఏమిటి?

షేర్డ్ లివింగ్ అనేది రెసిడెన్షియల్ హాబిలిటేషన్ సర్వీస్ కోసం సర్వీస్ డెలివరీ ఎంపిక. రెసిడెన్షియల్ హాబిలిటేషన్ సర్వీస్‌లు, మీరు స్వతంత్రంగా జీవించడంలో మరియు మీ కమ్యూనిటికి యాక్సెస్ పొందడంలో నైపుణ్యాలను నేర్పుతాయి.

ఈ సర్వీస్‌ను కాంప్రహెన్సివ్ డెవలప్‌మెంటల్ డిజేబిలిటీస్ (CDD) మాఫీపై అందించబడుతుంది. ఇది DD అడల్ట్ డే మాఫీపై అందించబడదు; కాబట్టి, మీరు 21 సంవత్సరాల వయస్సులో ఉన్నత పాఠశాల నుండి నిష్క్రమించిన తర్వాత ఈ మాఫీని అందుకుంటే, షేర్డ్ లివింగ్ మీకు అందుబాటులో ఉండదు.

షేర్డ్ లివింగ్ అనేది మీకు తెలిసిన వ్యక్తి, జంట లేదా కుటుంబం ద్వారా ఒక ప్రైవేట్ ఇంట్లో జరుగుతుంది. మీరు ఇంటిని షేర్ చేసుకోడం ద్వారా ఈ వ్యక్తితో జీవించడానికి ఎంచుకున్నారు. ఈ వ్యక్తిని షేర్డ్ లివింగ్ ప్రొవైడర్ అంటారు. వీరిని SLP అని కూడా అంటారు.

షేర్డ్ లివింగ్‌లో, మీరు మరియు SLP కలిసి ఒకే ఇంట్లో నివసిస్తారు, అంతేకాకుండా మీరు వారితో రోజువారీ జీవనాన్ని పంచుకుంటారు. రెసిడెన్షియల్ హాబిలిటేషన్ అనేది 24-గంటల రెసిడెన్షియల్ సర్వీస్. మీకు 24/7 మీ SLP అవసరం ఉండకపోవచ్చు, మీ టీం మీ అవసరాల గురుంచి చర్చిస్తుంది. మీకు అవసరమైనప్పుడు, మీ SLP అందుబాటులో ఉంటారని ఆశించవచ్చు.

కలిసి జీవించడం అంటే, మీ SLP మిమ్మల్ని సంరక్షిస్తాడు అని ఆశించరాదు. మీరు స్వతంత్రంగా జీవించడానికి మరియు మీ కమ్యూనిటిలో పనులు చేయడానికి నైపుణ్యాలను మీ SLP మీకు నేర్పిస్తారని ఆశించవచ్చు. దిని అర్థం, ఒకవేళ ఏదైనా పని ఎలా చేయాలో మీరు తెలియకపోతే, మీ SLP మీకు నేర్పిస్తారు. వారు మీకు వంట వండడం, స్వయంగా బట్టలు ఉతుకోవడం, అవసరమైన వస్తువులను కొనుగోలు చేయడం, లేదా మీ ఇంటిని, మిమ్మల్ని మీరే శ్రద్ధ వహించుకోవడం వంటి విషయాలను నేర్పించవచ్చు. ఈ బోధనలు అన్నీ మీరే సొంతంగా జీవించగలిగేలా మిమ్మల్ని సిద్ధం చేయడానికి ఉద్దేశించబడినవి.

## షేర్డ్ లివింగ్ ప్రొవైడర్ ఎవరు అవ్వగలరు?

మీరు ఎంచుకున్న మరియు ఆమోదించిన ఎవరైనా మీ SLP అవ్వగలరు. ఉదాహరణకు, మీ సోదరుడు లేదా సోదరీమణులు, ఆంటీ మరియు అంకుల్, పొరుగువారు, మరియు స్నేహితులు ఎవరైనా SLP అవ్వగలరు. అయితే, మీ చట్టపరమైన సంరక్షకులు మీ SLP అవ్వలేరు. మీ SLP తప్పని సరిగా మీ జీవితంలో ముఖ్యమైన వ్యక్తి అయ్యి ఉండాలి, కానీ వారు మీ తరపున నిర్ణయాలు తీసుకోవడానికి అనుమతించబడరు.

## ఎవరైనా నా షేర్డ్ లివింగ్ ప్రొవైడర్ ఎలా అవ్వగలరు?

మీ SLPగా ఎవరినైనా ఎంచుకున్న తరువాత, వారు చేయవలసిన కొన్ని పనులు ఉన్నాయి.

మొదటగా, మీరు మరియు మీ SLP డెవలప్‌మెంటల్ డిజేబిలిటీ ఏజెన్సీ ప్రొవైడర్‌ను కనుగొనాలి, వారి ద్వారా మీరు షేర్డ్ లివింగ్ కాంట్రాక్ట్‌ను చేసుకోవాలి. కేవలం ఏజెన్సీ ప్రొవైడర్‌లు మాత్రమే రెసిడెన్షియల్ హాబిలిటేషన్ సేవలను అందించగలరు, షేర్డ్ లివింగ్‌తో సహా. ఏజెన్సీ ప్రొవైడర్ మీ SLPకి శిక్షణ అందిస్తారు మరియు పర్యవేక్షిస్తారు. మీరు ఏజెన్సీ ప్రొవైడర్‌ను ఎంచుకున్న తరువాత, మీ SLP ఏజెన్సీ ప్రొవైడర్‌కు ధరఖస్తూ చేసుకోవాలి, ఏజెన్సీకి అవసరమైన ఏదైనా పేపర్ వర్క్ లేదా శిక్షణను పూర్తి చేయాలి.

మీ డెవలప్మెంటల్ డిజబిలిటీస్ సర్వీస్ కొఆర్డినేటర్ భద్రత పరమైన సమస్యలను తనిఖీ చేయడానికి మరియు మీకు అవసరమైన అన్నీ సౌకర్యాలను నిర్ధారించడానికి ఉదాహరణకు తలుపును లాక్ చేయగల సొంత బెడ్‌రూమ్, మీ SLP ఇంటిని సందర్శిస్తారు. ఈ దశలను పూర్తి చేసిన తరువాత, కలిసి నివసించడానికి తేదీని ఎంచుకోవచ్చు.